రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## మేడ్చల్‌లో ఘనంగా సదర్ వేడుకలు

### -పాల్గొన్న కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి



సదర్ ఉత్సవంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, అక్టోబర్ 27. ప్రభాతవార్త ః**

సంస్కృతి సాంప్రదాయాలతో సదర్ ఉత్సవాలను జరుపుకోవడం ఐక్యతకు ప్రతిరూపమని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ పట్టణంలోనిబస్ డిపో ప్రాంగణంలో యాదవ సోదరులు నిర్వయించిన సదర్ ఉత్సవాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా ఆనవాయితిగా వస్తున్న ఈ ఉత్సవాలను ఎంతో ఉత్సహంగా జరుపుకోవడం శుభపరినామన్నారు. యాదవులు ఐక్యతతో ఒకరికి మించి మరొకరు ఉత్సవాల్లో పాల్గొని చేస్తున్నందుకు కనులపండుగగా ఉందన్నారు. తెలంగాణ అంటేనే పండుగలకు నిలయమని, ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పేద ప్రజలు కూడ పండుగలను సంతోషంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్, పట్టణ మాజి ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజి చైర్మన్ భాస్కర్ యాదవ్, టీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు కౌడె మహేష్, నర్సింహ స్వామి, జంగ హరికృష్ణ, దేవరాజ్, గణేష్, శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు నవీన్‌రెడ్డి, మహబూబ్ అలీ, నాయకులు మధూకర్ యాదవ్, శ్రావణ్ కుమార్, మల్లేష్‌గౌడ్, సందీప్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, నరేందర్, యాదవ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఇందూరులో టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

**-పోలీసుల అదుపులో 18 మంది పేకాటరాయుళ్ళు**

**-రూ.48,680, 16 సెల్‌పోన్స్,5 బైకులు, కారు,ఆటో స్వాధీనం,కేసు నమోదు**

**పెద్దేముల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:**

టాస్క్‌పోర్స్ పోలీసులు దాడి చేసిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం ఇందూరులో చోటుచేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిదిలోని ఇందూరులో సమీపంలో ఉన్న ఫర్టిలైజర్స్ దుకాణముపై టాస్క్‌పోర్స్ పోలీసులు దాడులు చేశారు. ఫర్టిలైజర్స్ దుకాణములో పేకాట ఆడుతున్న 18 మందిని అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారి వద్ద నుంచి రూ.48,680, 16 సెల్ పోన్లు, 4 బైకులు, కారు,ఆటోను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## మాతా శిశు ఆసుపత్రిలో పసికందు మృతి

**తాండూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త :**

వికారాబాద్ జిల్లా తాండూరులోని మాతా శిశు ఆసుపత్రిలో పసికందు మృతి చెందింది. అయితే, వైద్యులు అందుబాటులో లేకపోవడంతోనే పసికందు మృతి చెందిందంటూ బాధిత కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందకు సంబందించి స్థానికులు, బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... పెద్దేముల్ మండల పరిధిలోని తండాకు చెందిన కవిత గత నాలుగు రోజుల క్రితం జిల్లా ఆసుపత్రిలో ప్రసవించింది. అయితే, పుట్టిన పసికందును వైద్యుల సూచనమేరకు ఆసుపత్రిలోని నవజాత శిశు కేంద్రంలో పర్యవేక్షణలో ఉంచారు. గురువారం ఉదయం పసికందు మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యంతోనే పసికందు మృతి చెందిందంటూ బాధిత కుటుంబసభ్యులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పెద్దేముల్ జెడ్పిటిసి ధారాసింగ్ ఆసుపత్రి వద్దకు చేరుకొని వైద్యులు, బాధితులతో మాట్లాడారు. అయితే, పసికందుకు ఊపిరితిత్తుల్లోకి పాలు వెళ్లిడంతో ఊపిరి ఆడక మృతిచెందిందంటూ వైద్యులు తెలిపారు.

# జిల్లాలో ఎమ్మెల్యేల కొనుగోలు పై చలరేగిన వివాదాలు

### - పోటా పోటీగా బిజెపి-టిఆర్ఎస్ శ్రేణుల ఆందోళనలు, నిరసనలు



టీఆర్ఎస్ ఆధ్వర్యంలో...



బీజేపీ ఆధ్వర్యంలో...

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదారబాద్, అక్టోబర్ 27, (ప్రభాతవార్త) :**

తెలంగాణలో సంచనంగా మారిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వివాదం చిల్కి చిల్కి గాలి వానగా మారడంతో రంగారెడ్డి జిల్లాలో బీజేపీ, టీఆర్ఎస్ శ్రేణులు జిల్లా వ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం ఇరు పార్టీలకు చెందిన దిష్టి బొమ్మల దగ్ధం చేసుకోవడంతో జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఉద్రిక్తత, ఆందోళనలకు దారి తీసింది. ఇరుపార్టీలకు చెందిన నాయకులు నిరసనలకు, ఆందోళనకు పిలుపునివ్వడంతో ఉదయం నుంచి జిల్లా వ్యాప్తంగా నగరాలు, పట్టణాలు, నియోజకవర్గ కేంద్రాల్లో, మండలాల్లో దిష్టిబొమ్మల దగ్ధం చేసుకోవడం కొనసాగింది. బుధవారం రంగారెడ్డి జిల్లా పరిధిలోని మొయినాబాద్ మండలం హాజీజ్ నగర్‌లో తాండూరు ఎమ్మెల్యే పైలేట్ రోహిత్‌రెడ్డికి చెందిన ఫాంహౌస్‌లో కొనసాగిన ఎమ్మెల్యేల కొనుగోల్లో పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో ఈ సంఘటన ఒక్కసారిగా సోషల్ మీడియాల్లో సంచలనంగా మారింది. ఈ సంఘటన పట్ల టీఆర్ఎస్, బీజేపీ రాష్ట్ర నాయకులు బుధవారం రాత్రి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం తెలంగాణ వ్యాప్తంగా ఆందోళనకు పిలుపునివ్వడం, మీరు దొంగలు అంటే... మీరు దొంగలు అంటూ ఒకరి పై ఒకరు బాహటంగా విమర్శలు చేసుకోవడంతో రంగారెడ్డి జిల్లాల్లో బుధవారం రాత్రి నుంచి గురువారం పూర్తిగా అనేక ప్రాంతాల్లో నిరసనలు, ర్యాలీలు, దిష్టిబొమ్మల దగ్ధలు నిర్వహించి, ఇటూ కేసీఆర్ ప్రభుత్వం, అటూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వాల పనితీరుపై ఒకరిపై ఒకరు ఘాటుగా విమర్శలు చేసుకున్నారు. మీర్‌పేట్ మున్సిపల్టీ, బడంపేట్, ఇబ్రహీంపట్నం, ఆమనగల్లు, కడ్తాల్, యాచారం, మహేశ్వరం, శంషాబాద్, రాజేంద్‌నగర్, షాద్‌నగర్, చేవేళ్ల, మొయినాబాద్‌లతో పాటు జిల్లా పరిషత్ పరిధిలోని మున్సిపల్టీలోని జల్‌పల్లి తదితర ప్రాంతాల్లో టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు నిరసనలు, ఆందోళనలు చేశారు. కేసీఆర్, మోడీ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. మహేశ్వరంలో మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజునాయక్, పార్టీ నాయకులు చంద్రయ్య, రాఘవేందర్‌రెడ్డి, ఎస్.ఆనందం, కె.చంద్రయ్యముదిరాజ్, ఎం.నవీన్, రవీనాయక్, మీర్‌పేట్ మున్సిపల్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భూపాలాచారి, టీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఎంపీటీసీలు, సర్పంచులు, మండల పార్టీల అధ్యక్షులు తదితరులు తమ పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## అలియాబాద్‌లో మురికి కాలువతో ఇబ్బందులు

### - సమస్యకు శాశ్వత పరిష్కారం లేదా..?
### -గతంలో మంత్రి, అప్పటి కలెక్టర్ సందర్శించినా ఫలితం లేదాయే..?



అలియాబాద్‌లోని డివిఎన్ఆర్,న్యూమల్లికార్జునగర్ కాలనీ మధ్యలో ఉన్న పెద్ద కాలువ మురికి కూపంతో నిండి ఉన్న దృశ్యం



అలియాబాద్‌లో పెద్ద కాలువ మురికి సమస్యపై ఆందోళన వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు, స్థానిక నాయకులు

**శామీర్‌పేట, అక్టోబరు 27, ప్రభాతవార్త**

అలియాబాద్‌లో పెద్ద కాలువ మురికి కూపంగ మారి గ్రామ ప్రజలకు శాపంగ మారిందని, ఏళ్లు గడుస్తున్నా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించటం లేదని, గతంలో స్థానిక ఎమ్మెల్యే,మంత్రి మల్లారెడ్డి, అప్పటి కలెక్టర్ ఎంవి రెడ్డి సందర్శించి మురికి కూపంగ ఉన్న కాలువ మురికి సమస్య పరిష్కారానికి పనులకు అంఛనా వేసి నిధులు కేటాయించినా మురికి నివారణ సమస్య మాత్రం పరిష్కారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకీ నిధులు ఖర్చుచేశారా, ఏమి జరిగిందనేది ప్రశార్ధకంగ మారిందని దీనిపై సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. డివిఎన్ఆర్ అండ్ న్యూమల్లిఖార్జుననగర్ కాలనీ ప్రజలతో పాటు మురికి కాలువ పారుతున్న పరిసర ఇళ్ల ప్రజలు కూడ అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. భారీ వర్షాలు కురిస్తే ఇళ్లలోకి మురికినీరు చేరుతుందని ప్రజలకు ఇబ్బందికరంగ మారిందన్నారు. మునుగోడు ఎన్నికల మీద చూపుతున్న శ్రద్ధ స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రజాప్రతినిధులకు, నాయకులకు ఉండదా అని వారు ఎద్దేవా చేశారు. మురికి కాలువ సమస్యతో కాలనీవాసులు, గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీవాసులు, గ్రామ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద కాలువలో మురికి నీటి నిల్వలతో ప్రజలు ఇబ్బందులు పడుతూ అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే అలియాబాద్ పెద్ద కాలువ మురికి కూపం సమస్యను పరిష్కరించాలని ఆ గ్రామ నాయకులు అల్లం శ్రీనివాస్‌ముదిరాజ్, కాలనీవాసులు బిక్షపతి, స్వామిగౌడ్, బాపిరెడ్డి, దాసు, అమరనాథ్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొని కోరారు.

## రాచకొండ పోలీస్ కమిషనర్‌ను కలిసిన డిఎం అండ్ హెచ్ఓ



మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ రాచకొండ పోలీస్‌కమిషనర్ మహేశ్‌భగవత్‌ను సిపి ఆఫీస్‌కు వెళ్లి కలిసిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 27, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంఅండ్‌హెచ్ఓ) డాక్టర్ పుట్ల శ్రీనివాస్ గురువారం రాచకొండ పోలీస్ కమిషనరేట్‌కు వెళ్లి సిపి మహేశ్‌భగవత్‌ను కలిశారు. అయితే జిల్లా పరిధిలో ఉన్న రాచకొండ పోలీస్ కమిషనర్ మహేశ్‌భగవత్ క్లినికల్ ఎస్టాబిలిషమెంట్ ఆక్ట్ 2022 మెంబర్ కావటంతో మర్యాద పూర్వకంగ కలిసినట్లు డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలో క్లినికల్ ఎస్టాబిలిషమెంట్ ఆక్ట్ పిసిపిఎన్‌డిటి ప్రకారం చట్టం ప్రతిష్టా అమలు, లింగనిర్ధారణ చేసే ల్యాబ్స్, డయాగ్నోస్టిక్ సెంటర్స్, అదే విధంగ నకిలీ వైద్యులపై చట్టరీత్య శిక్షలు చేయు విషయంపై కూలంకుషంగ చర్చించామన్నారు. కమిషనర్ క్లినికల్ ఎస్టాబిలిషమెంట్ ఆక్ట్ అమలు విషయంతో సానుకూలంగ స్పందిస్తూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఆక్ట్‌ను విజయవంతంగ అమలు చేయటానికి పోలీసుశాఖ పూర్తి మద్దతు ఉంటుందని, నకిలీ వైద్యుల విషయంలో, లింగనిర్ధారణ చేసే వారి విషయంలో చట్టరీత్య చర్యలు తీసుకుంటామని వదలబోమని స్పష్టం చేశారన్నారు.

## ఎన్ఐఆర్‌డీపీఆర్ నందు స్టాఫ్ క్యాంటీన్‌కు దరఖాస్తులు స్వీకరణ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదారబాద్, అక్టోబర్ 27, (ప్రభాతవార్త) :**

రంగారెడ్డి జిల్లాలోని 16 మున్సిపాలిటీలలోని మహిళ స్వయం సహాయక సంఘాలకు రాజేంద్రనగర్‌లోని ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో స్టాఫ్ క్యాంటీన్‌ను నిర్వహించడానికి ధరఖాస్తులు స్వీకరిస్తున్నామని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్‌జైన్ గురువారం ఒక ప్రకటనతో తెలిపారు. ధరఖాస్తు చేయు వారు ఈ క్రింది అర్హతలు పొంది ఉండాలని ఆయన తెలిపారు. సీనియార్టీ కలిగి ఏ గ్రేడ్‌లో ఉండాలన్నారు. బ్యాంక్ లింకేజీ రుణాములు పొంది మంచి పరపతి నిర్వహణ సామర్థ్యం కలిగి ఉండాలని, క్యాటరింగ్ నందు అనుభవం కలిగి ఉండాలని, ఫూడ్ సర్టిఫికేట్ పొంది ఉండాలని, క్యాంటీన్ ఏర్పాటు చేయుటకు కావలసిన పెట్టుబడిని పెట్టుటకు సిద్దంగా ఉండాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఎన్ఐఆర్‌డీ వారు క్యాంటీన్‌కు కావలసిన వసతి, టేబుల్, కూర్చీలు ఉచితంగా కల్పిస్తుందని, అదేవిధంగా కరెంటు సౌకర్యమును ఏర్పాటు చేస్తుందని ప్రకటనలో పేర్కొన్నారు. ఇతర విషయాలకై నేడు ఉదయం 11 గంటలకు ప్రాజెక్టు డైరెక్టర్, మెప్మా, రంగారెడ్డి జిల్లా కార్యాలయం నందు సంప్రదించావల్సిందిగా ఆయన సూచించారు.

## వ్యాన్ బోల్తా పడి ఇద్దరు కూలీల మృతి

### -ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్‌పై ఘటన

**ఘట్‌కేసర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:**

అదుపుతప్పి మినివ్యాన్ బోల్తాపడగా ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోచారం మున్సిపల్ ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో మండ్ల మాల కొండయ్యకు చెందిన ప్రీకాస్ట్ గోడ సిమెంట్ ఇటుకల ప్రేమ్‌లు తయారీ చేసే కంపెనీలో బీహార్‌కు చెందిన నలుగురు కూలీలు పనిచేస్తున్నారు. ప్రీకాస్ట్ కంపౌండ్ వాల్ కోసం ఇటుకలను బండ్లగూడకు తరలించాలని ఆర్డర్ రావడంతో డ్రైవర్ మహేందర్ అశోక్‌లీలాండ్ మినిట్రక్ (టిఎస్08యుజి-9401)లో ఇటుకలు నింపుకొని కూలీలు లలితేష్, సంతోష్‌కుమార్‌రామ్, ఇందాల్‌రామ్, బీరేందర్‌రామ్‌లతో కలిసి గురువారం ఉదయం బయలుదేరారు. యంనంపేట్ సమీపంలోని శ్రీనిధి కళాశాల వెనుక ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్డు వద్దకు రాగానే వ్యాన్ అదుపుతప్పి రోడ్డు పక్కకు పల్టీకొట్టి కింద పడిపోయింది. దీంతో వ్యాన్‌లో వెనుక ఉన్న లలితేష్ (21), సంతోష్‌కుమార్‌రామ్ (29)ల తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందారు. క్యాబిన్‌లో కూర్చున్న బీరేందర్‌రామ్ (24)కు గాయాలయ్యాయి. మృతులు ఇద్దరు బిహార్ రాష్ట్రానికి చెందిన వారు కాగా ఇస్మాయిల్‌ఖాన్‌లోని ఇటుకల తయారీ కేంద్రంలో గత రెండు సంవత్సరాలుగా కూలీలుగా పని చేస్తున్నారు. వ్యాన్ డ్రైవర్ మహేందర్ నిర్లక్ష్యం కారణంగానే ఈప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఈమేరకు ఘట్‌కేసర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాలను పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ కోటిరెడ్డి

**-స్టేషన్‌లోని రికార్డుల తనిఖీ**

**-సిసి కెమెరాలు ప్రారంభం**

**-సిసి కెమెరాలపై అవగాహన కల్పించాలి**

**-సిబ్బంది పనితీరుపై ఎస్పీ ప్రశంసం**



గౌవర వందన స్వీకరిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి


**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం మోమిన్ పేట్ సర్కిల్ ఆఫీసు ,పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఎన్.కోటిరెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సర్కిల్ ఆఫీసు,పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను క్షుణంగా పరిశీలించారు.అలాగే మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్‌లో చైల్డ్ పార్క్ సిసి కెమెరా కమాండ్,కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించారు.అనంతరం సిబ్బంది పనితనాన్ని మెచ్చుకోవడం జరిగింది.అదే విధంగా ఇక ముందు కూడా పనితీరును ఇలాగే సాగిస్తూ ఇంకా మెరుగుపర్చుకోవాలని తెలియజేశారు. జిల్లా ప్రజలకు సిసి కెమెరాల అవస్యకత గురించి అవగాహన కల్పించడం గొప్ప విషయమని అధికారులను కొనియాడారు.సిసి కెమెరాలు నేరస్తులను పట్టుకోవడంలో చాలా ముఖ్య పాత్ర పోషించడం జరుగుతుందని తెలియజేశారు.తదనంతరం మోమిన్ పేట్ సర్కిల్ ఆఫీసులోని అన్ని రికార్డులను పరిశీలించారు. రికార్డ్సు చూసి వాటిని ఏ విధంగా చేదించాలనే విషయంలో సలహా,సూచనలు చేశారు. సర్కిల్ ఆఫీసులోని యుఐ కేసులు పెండింగ్ లేకుండా ఉన్నందువలన జిల్లా ఎస్పీ హర్షం వ్యక్తం చేశారు.పోలీస్ స్టేషన్‌లలో కూడా ఇదే విధంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు.ప్రజలకు సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పించాలని ప్రజలకు ఆత్మహత్యలు చేసుకోకుండా అవగాహన కార్యక్రమాలు కల్పించాలని పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,అదే విధంగాపై అధికారులు చెప్పిన విధంగా 5ఎస్ ఫంక్షనల్ వెర్టికల్ ,కమ్యూనిటీ పోలీసింగ్,సిసిటివిల ఉపయోగాలు మొదలగు విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వికారాబాద్ జిల్లా పోలీస్ వ్యవస్థ స్ఫూర్తి దాయకంగా ఉండాలని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్‌పి సత్యనారాయణ,మోమిన్ పేట్ సిఐ వెంకటేశం,సిఐ విజయ్ ప్రకాష్, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలి

**తాండూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త :**

పోలీసు వ్యవస్థ, పోలీసుల విధి విధానాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గురువారం తాండూరు పట్టణ పోలీస్టేషన్‌లో వివిద పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు ఒపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ శేఖర్‌గౌడ్ పాల్గొని విద్యార్థులకు పోలీసు వ్యవస్థ, విధి విధానాలపై అవగాహన కల్పించారు. పోలీసులు వినియోగించే వివిధ రకాల ఆయుధాల పనితీరును వివరించారు. పోలీస్టేషన్‌లోని రిసెప్షన్‌తో పాటు వివిధ విభాగాలపై అవగాహన కల్పించారు. సీసీ కెమెరాల పనితీరు, లాకప్ గురించి వివరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థ, పోలీసుల పనితీరుపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజేందర్‌రెడ్డి, ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలపై అవగాహన కల్పిస్తున్న డిఎస్పీ.

## మునుగోడు సరే... మన గోడు మరి ?

### - పార్టీ కార్యకలాపాలకు దూరంగా బిజెపి
### - మునుగోడుకే అంకితమైన అగ్రనాయకులు
### - షాద్‌నగర్‌లో కనిపించని కమలం

**షాద్‌నగర్, అక్టోబర్ 27, (ప్రభాతవార్త) :**

కాంగ్రెస్‌కు కంచుకోట షాద్‌నగర్ నియోజకవర్గం అని చెబుతుంటారు... తెలంగాణ వచ్చాక టీఆర్ఎస్ ఇక్కడ జెండా పాతింది... భారతీయ జనతా పార్టీ మాత్రం ఇప్పుడిప్పుడే ఇక్కడ కుదురుకుంటుంది.... ఇంకా త్రిముఖ పోటీలో కూడా లేని పరిస్థితిలోనే ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎదుగుతున్న బీజేపీ ఇక్కడ కూడా ఎదగాలని పార్టీ అభిమానులు కోరుకుంటున్నారు. కానీ వచ్చే ఎన్నికల్లో టికెట్లే లక్ష్యంగా పావులు కదుపుతున్న బీజేపీ నాయకులు మునుగోడుకు అంకితం అయిపోయారు. అక్కడ పార్టీని గెలిపించడంలో తమ వంతు కృషి చేస్తే రానున్న ఎన్నికల్లో తమకు భవిష్యత్తు ఉంటుందని ఆశిస్తున్నారు. ఆశ బాగానే ఉన్నా అది నియోజకవర్గంలో పార్టీ ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తుంది... ఒక్క సారి పరిస్థితిని పరిశీలిస్తే...

**అక్కడే అగ్రనాయకత్వం...**

షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున టికెట్ ఆశిస్తున్న నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, అందె బాబయ్యలు... ప్రస్తుతం వీళ్లంతా మునుగోడులో గత 15 రోజులుగా మకాం వేశారు. బీజేపీ తరపున పోటీ చేస్తున్న రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా ప్రచారాలలో జోరుగా తిరుగుతున్నారు. వీరిలో శ్రీవర్ధన్‌రెడ్డి ఇంతకు ముందు రెండు సార్లు నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఈ సారి నియోజకవర్గంలో పెరిగిన పార్టీ ప్రాబల్యం తన గెలుపును ఇస్తుందని ఆయన నమ్ముతున్నారు. అదే స్థాయిలో పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి సహితం టికెట్ ఆశిస్తూ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈయన సహితం ప్రస్తుతం అన్నింటిని వదిలి మునుగోడు బాట పట్టారు. మరోవైపు అప్పుడప్పుడు చుట్టపు చూపుగా నియోజకవర్గానికి వచ్చే మిథున్‌రెడ్డి సహితం నియోజకవర్గానికి రావడం మానేసి మునుగోడు వైపు పరుగులు తీశారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నా వారిలో ఉన్న మరో సీనియర్ నాయకుడు అందెబాబయ్య నియోజకవర్గంలో వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోకుండా మునుగోడుకి ప్రాధాన్యత నివ్వడం చర్చనీయాంశంగా మారింది. దీనితో నియోజకవర్గంలో బీజేపీ కార్యక్రమాలు పూర్తిగా స్తంభించిపోగా, కొంతమంది నాయకులతో కార్యక్రమాలు జరుగుతున్నాయి. అసలే ఇక్కడ బలహీనంగా ఉన్న భారతీయ జనతాపార్టీ ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోకుండా మునుగోడు వైపు పరుగులు తీయడం స్థానికంగా నేతలు, కార్యకర్తలను తీవ్ర నిరాశకు గురిచేస్తుంది.



మునుగోడులో ప్రచారం చేస్తున్న షాద్‌నగర్ నియోజకవర్గ నాయకులు

**ఇది చరిత్ర...**

షాద్‌నగర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ చరిత్రను ఒక సారి తిరగేస్తే... 90వ దశకం నుంచి ఇక్కడ పార్టీ ఉన్నప్పటికీ ఎప్పుడూ బలమైన ప్రత్యర్థిగా నిలబడలేదు... 1999లో తెలుగుదేశంతో కలిసి అలయన్స్‌లో పోటీ చేసిన బీజేపీకి ఇక్కడి స్థానాన్ని అప్పగించారు. తెలుగుదేశం మద్దతుతో చెప్పుకోదగ్గ ఓట్లు వచ్చినప్పటికీ అవి గెలుపు దాకా తీసుకురాలేదు. ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి శంకర్‌రావు ఇక్కడ విజయాన్ని సాధించారు. ఇక 2004లో ఈ స్థానాన్ని తెలుగుదేశంకు కేటాయించగా బీజేపీ మద్దతుకే పరిమితమైంది. 2009లో ఒంటరిగా పోటీకి దిగిన బీజేపీ తరపున దివంగత నేత వనం ఝాన్సీ పోటీలో నిలబడ్డారు. కానీ కేవలం 6000 ఓట్లకే పరిమితమయ్యారు. 2014లో శ్రీవర్ధన్‌రెడ్డికి మొదటి సారిగా టికెట్ లభించింది. అప్పుడు కూడా ఆయన గెలవలేదు. ఇక 2018లో జరిగిన ఎన్నికల్లో డిపాజిట్‌ను కోల్పోయారు. ఇప్పుడిప్పుడే బీజేపీ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా తన ప్రాబల్యాన్ని చాటుకుంది. కానీ ఓ వైపు కాంగ్రెస్, మరోవైపు అధికార టీఆర్ఎస్ బలంగా ఉన్న ఈ నియోజకవర్గంలో గెలుపు సాధించాలంటే బీజేపీ పార్టీ నేతలు పకడ్బందీ వ్యూహంతో, విస్తృత ప్రచారంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. దానిని పక్కన పెట్టి నాయకులు ఇతర నియోజకవర్గంలో పాగా వేయడం స్థానికంగా పార్టీకి తీవ్ర నష్టాన్ని చేకూరుస్తుందని రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు.

## రైతులకు రూ.50లక్షల రుణాలు మంజూరు
### -చైర్మన్ దవణాకర్ గౌడ్



**శంషాబాద్ అక్టోబర్27,ప్రభాతవార్త :** చిన్న గోల్కొండ రైతు సహకార సంఘం పరిధిలోని చిన్న సన్నకారు రైతులకు 50లక్షల రూపాయల రుణాలను మంజూరు చేసినట్లు సహకార సంఘం చైర్మన్ దవణాకర్ గౌడ్ తెలిపారు. గురువారం జరిగిన పాలకమండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ...నూతన సభ్యత్వం కోసం 55మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు.రైతులకు దీర్ఘకాలిక రుణాలైన పౌల్ట్రి ఫార్మ్ పాడి గేదేల పెంపకం తదితర అవసరాల కోసం కోటి రూపాయలు మంజూరు చేయాలని హైదరాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకును కోరుతూ తీర్మానం ఆమోదించారు.సహకార సంఘం పరిధిలో 11 గ్రామాల రైతులు ఉన్నారని వారు లావాదేవీలు జరుపుకోనుటకు వీలుగా ఏటిఎం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు గుర్రం రణధీర్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు రూప,బాల్య నాయక్,దేవేందర్ రెడ్డి,ప్రశాంత్‌రెడ్డి,మంచెర్ల మోహన్ రావు,సీఈఓ యాదయ్య, కార్యాలయ సిబ్బంది,సురేష్,మధుమతి,జగపతిబాబు, పాల్గొన్నారు.

## ప్రతి విషయంపై విద్యార్థులు అవగాహన కలిగియుండాలి
### -ఎస్ఐ అబ్దుల్ రవూఫ్



మాట్లాడుతున్న ఎస్ఐ అబ్దుల్ రవూఫ్

**పెద్దేముల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ప్రతి విషయంపై విద్యార్థులు అవగాహన కలిగియుండాలని పెద్దేముల్ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ అన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆయా పాఠశాలల విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఆయుధాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, పోలీసు సిబ్బంది రోజా, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంటల నమోదును తప్పనిసరి చేయాలి
### -జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్



పంటల నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి

**ఎద్దేముల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ఏఈఓలు ప్రతి రైతుల సర్వే నెంబర్ల వారిగా ఖచ్చితమైన పంటల నమోదును తప్పనిసరి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ సూచించారు. గురువారం పెద్దేముల్ మండలం జనగాం గ్రామంలోని సుమారు 20 సర్వే నెంబర్ల వరకు పంటల నమోదును ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మాట్లాడుతూ పంటల నమోదును తప్పనిసరి చేయాలని, నమోదు ఉన్న పంటల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. పంటల నమోదుకు రైతులందరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వినయ్, విఆర్ఏ రాములు పాల్గొన్నారు.

## పోడు భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి
### -మండల ఆర్ఐ రాజిరెడ్డి



పోడు భూములను సర్వేచేస్తున్న అధికారులు

**పెద్దేముల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** పోడు భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందని మండల ఆర్ఐ రాజిరెడ్డి అన్నారు.గురువారం పెద్దేముల్ మండలం మదనంతాపూర్‌లో పోడు భూముల సర్వేను అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాజిరెడ్డి మాట్లాడుతూ... మదనంతాపూర్‌లో 110 దరఖాస్తులను విచారణ చేయడం జరిగిందని అన్నారు. ఇట్టి భూముల సర్వేను పూర్తిచేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు ఆర్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి రేంజ్ అధికారి జగన్మోహన్, సర్వేయర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న పదిమంది అరెస్టు

**మర్పల్లి అక్టోబర్ 27 ప్రభాతవార్త :** మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామంలో పేకాట ఆడుతున్న పదిమందిని మర్పల్లి పోలీసులు గురువారం నాడు పట్టుకున్నారు మర్పల్లి ఎస్సై రాజేంద్ర ప్రసాద్ తెలిపిన వివరాలప్రకారం పట్లూరు గ్రామానికి చెందిన జోయిని లాలు ఇంట్లో ప్రభుత్వం నిషేదించిన మూడు పత్తలాట ఆడుతుండగాపది మందిని పట్టుకోవడం జరిడిందని తెలిపారు వారి నుండి 87,550 రూపాయలు నగదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు

## కడుపు నొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య

**మర్పల్లి అక్టోబర్ 27 ప్రభాతవార్త :** కడుపునొప్పి భరించలేక మహిళాఆత్మహత్య చేసుకున్న సంగటన మండల కేంద్రంలోని భుచన్‌పల్లి గ్రామంలో గురువారం నాడు చోటు చేసుకుంది కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం కర్నాటన బిదర్ జిల్లా సంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన లక్ష్మిని భుచన్‌పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌గౌడ్‌కు 6సంవత్సరాల క్రితం పెండ్లి చెశారు వారికి ఇద్దరు ఆడసంతానం కడుపునొప్పితో భాదపడుతు ఇంట్లో ఉన్న క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రాజెంద్ర ప్రసాద్ తెలిపారు

# బిజెపివి దిగజారుడు రాజకీయాలు



దిష్టి బొమ్మను దహనం చేస్తున్న టిఆర్ఎస్ నేతలు



కోట్‌పల్లి మండల కేంద్రంలో తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి చిత్ర పట్టానికి పాలభిషేకం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**తాండూరులో**

**తాండూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందని పలువురు టిఆర్ఎస్ నేతలు విమర్శించారు. తెలంగాణ ప్రజల మనస్తత్వాన్ని గెలుచుకోలేక ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని ప్రయత్నించడం సిగ్గుచేటని మండిపడ్డారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని ప్రయత్నించిన బీజేపీ తీరును నిరసిస్తూ గురువారం తాండూరులో టిఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని అంబేద్కర్‌చౌక్‌లో నిరసన వ్యక్తం చేస్తూ ప్రధాని నరేంద్ర మోడి దిష్టిబొమ్మను దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్రమోడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్‌ను ఎదుర్కోలేని బీజేపీ నేతలు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. బీజేపీ చేస్తున్న ఇలాంటి దుశ్చర్యలను తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని, బీజేపీ నేతలను తరిమికొడతారని అన్నారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ చేస్తున్న ఎమ్మెల్యేల కొనుగోలు కుట్రలను తిప్పికొట్టడంలో కీలకంగా వ్యవహరించిన స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీపా, పట్టణ అధ్యక్షులు అప్పు(నయ్యూం), సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్‌చారీ, బంటారం సుధాకర్, సంతోష్‌గౌడ్, ఎం.శ్రీనివాస్, రాజన్‌గౌడ్, కౌన్సిలర్లు విజయాదేవి, మంకాల్ రాఘవేందర్, ముక్తార్‌నాజ్, వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కోట్‌పల్లి మండలంలో**

**కోట్‌పల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త;** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి దొంగ ఆటలు సాగవని కోట్‌పల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు అన్నారు. గురువారం నాడు కోట్ పల్లి మండల కేంద్రంలో బిజెపి దిష్టిబొమ్మ ు దగ్ధం చేశారు. తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రి నాయకత్వంలో పటిష్టంగా ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి ఆటలు మా రాష్ట్రంలో సాగవన్నారు.తెలంగాణ రాష్ట్ర సమితి శాసనసభ సభ్యుల ు డబ్బులకు ఎర జూపి ,కొనాలని ప్రయత్నం చేయడం ఆ ప్రయత్నాలని నిఖార్సయిన తెలంగాణ ముద్దు బిడ్డలు తిరగబడి వారిని పట్టించడం హర్షించ దగ్గ విషయమన్నారు. మునుగోడు ఎన్నికల్లో బిజెపి పార్టీ ఓడిపోతమాని భయంతో ఈ కుట్రలు పన్నారన్నారు. ఏది ఏమైన మునగోడు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందుదు ఖాయమని వారు పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పతంగే పాండు, మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి లాలప్ప, ఒగ్లాపూర్ రాజు,అన్నసాగర్ క్రిష్ణ.కార్యదర్శి కిరణ్ ,శేఖర్, బందయ్య,పాండు,నర్సి ములు,నర్స య్య, శ్రీనివాస్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

**పెద్దేముల్ మండలంలో**



పెద్దేముల్ మోడి దిష్టి బొమ్మను దగ్దం చేస్తున్న టిఆర్ఎస్ శ్రేణులు

**పెద్దేముల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** మునుగోడులో బిజెపి ఓడిపోవడం ఖాయమని తెలిసి ఆ పార్టీ చిల్లర రాజకీయాలు చేస్తుందని మండల టిర్ఎస్‌పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు ఆరోపించారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో మండలపార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు గ్రామ కమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్ అధ్వర్యంలో ధర్నా చేపట్టి మోడి దిష్టి బొమ్మను దగ్దం చేశారు. ఈ సందర్బంగా మండల ప్రధాన కార్యదర్శి సి.రంగయ్య, రైతుబందు సమన్వయ సమితి అధ్యక్షుడు క్రిష్ణగౌడ్, గ్రామకమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్,నాయకులు పొట్టిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మట్ట శ్రీనివాస్,శిబ్లి, తదితరులు మాట్లాడుతూ ఎమ్మెల్యేల పిరాయింపులకు బిజేపి తెరలేపడం సిగ్గుచేటని, వారి కుట్రలను భగ్నం చేసిన ఎమ్మెల్యె పైలెట్ రోహిత్‌రెడ్డి తదితర ఎమ్మెల్యేలు నిఖార్సైన ప్రజాప్రతినిధులని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యె పైలెట్ రోహిత్‌రెడ్డి చిత్రపటానికి పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు బంగ్లా రఘు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమాజ స్థాపనకు కృషి చేద్దాం
### -నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం
### -ఎన్ఆర్ఐ హరిప్రసాద్

**కొడంగల్,అక్టోబర్ 27ప్రభాతవార్త** ఆరోగ్య సమాజా స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,అందులో భాగంగా ప్రతి రోజు వేకువజామున నడక,యోగ,వ్యాయమం చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎన్ఆర్ఐ హరిప్రసాద్ వశిష్ట అన్నారు.గురువారం సాయంత్రం పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నడక,పరుగు,యోగాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకుగాను ఈనెల 30న ఆదివారం ఉదయం 6గంటలకు పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయం నుంచి హైద్రాబాద్-బిజాపూర్ 163-జాతీయ రహదారి మీదుగా బొంరాస్‌పేట్ మండలంలోని నాగిరెడ్డిపల్లి సమీపంలో గల శ్రీపరమేశ్వరుని గుట్ట వరకు 10కిలోమీర్ల మేర నడక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నడకతో ఆరోగ్యం,ఆయుష్షు,ఆహ్లాదం,మనశ్శాంతి లభిస్తుందన్నారు. సమాజంలో ప్రతి ఒక ్కరు ఆరోగ్యంగా ఉండాలంటే నడక,పరుగు,యోగాతోనే సాధ్యమవుతుందన్నారు.ఆరోగ్యం కోసం ప్రతి నిత్యం మూడు పనులు చేయాలన్నారు.నడక.పరుగు,యోగాలతో ఆరోగ్య పరంగా ఎంతో మేలు చేకూరుతుందన్నారు.పట్టణానికి చెందిన లయన్స్‌క్లబ్,ఆధ్యాత్మిక ధార్మిక సేవా సంస్థ,బాధ్యత స్వచ్ఛంధ సంస్థ,దయానంద్ విద్యామందిర్ పూర్వ విద్యార్దుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.కొడంగల్,బొంరాస్‌పేట్,దౌల్తాబాద్ మండలాల్లోని అన్ని గ్రామాలకు చెందిన యువకులు,విద్యావంతులు,ఉత్సాహవంతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.నడక కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు పట్టణంలోని వరద బాధితులకు ఆహార పదార్థాలు, నిత్యవసర సరుకులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.గత 15 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన బాలాజీనగర్,కుమ్మరివాడ,మొచ్చగేరి తదితర ప్రాంతాల్లోని 29 బాధిత కుటుంబాలకు బియ్యం,కందిపప్పు,జొన్నలతో పాటు నిత్యావసర సరుకులు అందించనున్నట్లు చెప్పారు.భవిష్యత్తులో వరద ముంపు నివారణకు శాశ్విత చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే,తహశీల్దార్,మున్సిపల్ కమీషనర్‌లకు వినతిపత్రాలు అందించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు లోకుర్తి జయతీర్థాచారీ,ఆధ్యాత్మిక సేవా సమితి సభ్యులు డాక్టర్ హీరాలాల్,బాధ్యత సేవా సమితి సంస్థ ప్రతినిధి మురారి వశిష్టలతో పాటు వాకింగ్ టీం సభ్యులు కే.నారాయణ,హకీంబాల్‌రాజ్,బాకారం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎన్ఆర్ఐ హరిప్రసాద్ వశిష్ట

# టిఆర్ఎస్‌కు దమ్ముంటే కుట్రను నిరూపించాలి
### -బిజెపిపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తే సహించేదిలేదు
### - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్

**తాండూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త :** టిఆర్ఎస్ పార్టీకి దమ్ముంటే ఎమ్మెల్యేల కొనుగోలు కుట్రను నిరూపించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బలపడుతున్న బీజేపీ ఉనికిని చూసి జీర్ణించుకోలేని టిఆర్ఎస్ ప్రభుత్వం బురదజల్లేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. గురువారం బీజేపీ తాండూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్‌చౌక్‌లో టిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు. రమేష్‌కుమార్, జిల్లా మహిళామోర్చ అధ్యక్షురాలు సాహు శ్రీలత, పట్టణ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అంతారం లలిత, కౌన్సిలర్ లావణ్య, నాయకులు బంటారం భద్రేశ్వర్, పూజారి పాండు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా టిఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ ఎదుగుదలను జీర్ణించుకోలేని టిఆర్ఎస్ ప్రభుత్వం కుట్రలకు తెరలేపిందని ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను కొనాల్సిన అవసరం బీజేపీకి లేదని అన్నారు. మునుగోడు ఎన్నికల్లో ఓడి పోతామని భయంతోనే టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు హైడ్రామాకు తెరలేపిందని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ చిల్లర రాజకీయాలను మానుకోవాలని అన్నారు. బీజేపీపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజేపీ నాయకులు

# ప్రజల రక్షణ కోసమే పోలీసులు
### -బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు
### -రక్షణ కోసం 100కు దయల్ చేయండి
### -ఓపెన్ హౌస్ కార్యక్రమంలో ఎస్సై రవిగౌడ్



తుపాకుల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై రవిగౌడ్

**కొడంగల్,అక్టోబర్ 27ప్రభాతవార్త** సమాజంలో ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తారని ఎస్సై రవిగౌడ్ అన్నారు.గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులతో ఆయన మాట్లాడారు.పోలీసుల విధులు,చెరసాల,పోలీసుల బాధ్యతలు,జీడీ డైరీ తదితర పలు అంశాలపై విద్యార్దులకు అవగాహన కల్పించారు. ఏకే-47, ఎస్ఎల్ఆర్,303,పిస్తోల్,కార్బన్ ఆయుధాలను వాడే విధానాన్ని విపులంగా వివరించారు.ప్రజల రక్షణ కోసమే పోలీసులు ఉన్నారని,పోలీసుల రక్షణ కోసం తుపాకులు ఉన్నాయని అన్నారు.సంఘవిద్రోహ శక్తులపై తుపాకులు పేలుతాయని పేర్కొన్నారు.షీ టీమ్స్,బాల్య వివాహాలు,ర్యాగింగ్,మత్తు పదార్దాలు,స్మగ్లింగ్ అక్రమ రవాణా తదితర అంశాలపై విద్యార్దులకు అవగాహన కల్పించారు.ఎక్కడైనా ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అమ్మాయిలు,మైనర్ బాలికలను ప్రేమ పేరుతో వేదిస్తే జైలుకు వెళ్ళక తప్పదన్నారు.కళాశాలల దగ్గర పోలీసులు గస్తీ తిరుగుతున్నారని అన్నారు.మఫ్టిలో ఉన్న పోలీసులు ప్రతి విషయాన్ని గమనిస్తు ఉంటారని పేర్కొన్నారు.ఎవరికైనా ఎక్కడైనా ఆపద వస్తే అత్యవసర పరిస్దితుల్లో 100కు దయల్ చేయాలని ఎస్సై సూచించారు.మత్తు పదార్దాలు,డ్రగ్స్ లాంటి వాటికి విద్యార్దులు,యువకులు దూరంగా ఉండాలన్నారు.కొంతమంది మత్తు పదార్దాలను విద్యార్దులతో పంపిణీ చేయిస్తున్నారని అన్నారు.అలాగే సైబర్ నేరాల పట్ల రపతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రతి విషయంలోను విద్యార్దులు జాగ్రత్తగా ఉండాలన్నారు.స్మార్ట్ ఫోన్లలో లింకులను ఓపెన్ చేయవద్దన్నారు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ,జూనియర్ కళాశాల,జడ్పీహెచ్ఎస్ బాలుర,బాలికలు,నవీన ఆదర్శ ప్లేహైస్కూల్, క్రిష్ణవేణి పాఠశాలతో పాటు గురుకుల పాఠశాలల విద్యార్దులు పాల్గొన్నారు.

## పోలీసులు ఉన్నది ప్రజలకు న్యాయం చేయడం కోసమే

**షాద్‌నగర్, అక్టోబర్ 27, (ప్రభాతవార్త) :** ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తూ... ప్రజాస్వామ్య రక్షణే పరమావధిగా ... సమాజ శ్రేయస్సే ఊపిరిగా, ప్రజల కొరకు ప్రాణాలనే పణ్ణంగా పెట్టిన పోలీసు యోధుల త్యాగాలను వెలకట్టలేనివని షాద్‌నగర్ ఏసీపీ కుషాల్కర్ అన్నారు. గురువారం షాద్‌నగర్ సీఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల స్మసరణ వారోత్సవాల్లో భాగంగా సైకిల్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ కుష్కాలర్ ముఖ్యఅతిథిగా హాజరై వారితో పాటు పట్టణ పూరవీధుల్లో సైకిల్ తొక్కుతూ అమరవీరులను స్మరించుకున్నారు. వివిధ పాఠశాలల విద్యార్థులతో కలిసి పోలీసులు చేపట్టిన ఈ సైకిల్ ర్యాలీ షాద్‌నగర్ పోలీస్ స్టేషను నుంచి మొదలుకొని స్థానిక పూరవీధుల వెంట వెలుతూ ఏసీపీ కార్యాలయం వరకు చేరుకొని ముగించారు. ఈ సందర్బంగా ఏసీపీ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... ప్రజలకు ఏ కష్టం వచ్చిన మొదట గుర్తుకు వచ్చేది పోలీసే అని అలాంటి పోలీస్ వృత్తిలో ఉంటూ ప్రజలకు నిరంతరం సేవ చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ, కొత్తూరు సీఐలు రామయ్య, బాల్‌రాజ్, రూరల్ ఎస్సైలు దేవకి, విజయ్, ఏఎస్సైలు, ట్రాఫిక్ ఎస్సై లక్ష్మణ్‌నాయక్, కానిస్టేబుల్స్, ఆయా పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో సైకిల్ పై ఏసీపీ కుషాల్కర్, తదితరులు

## టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా సంగీత ప్రచారం



మునుగోడు ప్రచారంలో వృద్దులని ఓటు అభ్యర్థిస్తున్న ఘట్‌కేసర్ మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా ఘట్‌కేసర్ మున్సిపల్ 3వ వార్డు కౌని ్సలర్ బొక్క సంగీత ప్రభాకర్‌రెడ్డి టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభా కర్‌రెడ్డికి మద్దతుగా గురువారం ప్రచారం నిర్వహించారు. మంత్రి మల్లారెడ్డి ఆదేశాలతో రాష్ట్ర పార్టీ ప్రధానకార్యదర్శి సుధీర్‌రెడ్డి సూచన మేరకు ఆమె టిఆర్ఎస్‌పార్టీ నాయకులతో కలిసి చౌటుప్పల్ మండలం రెడ్డిబావి, తుంబావి, గుండ్లబావి, సైదాబాద్‌లో ఓటర్లను కలిసుకొని ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ టిఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ టిఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, మండలఅధ్యక్షులు నాగులపల్లి రమేశ్, ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, వార్డుసభ్యులు బొడిగె శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కందకట్ల మాధవరెడ్డి, బర్ల హరిశంకర్, దొంకెన శంకర్‌గౌడ్, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎన్నికల ప్రచారంలో మండల నాయకులు



ప్రచారంలో పాల్గొన్న టీఆర్ఎస్ నాయకులు

**బొంరాస్‌పేట్,అక్టోబర్ 27ప్రభాతవార్త** నల్గొండ జిల్లా మునుగోడు ఉప ఎన్నికల్లో కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అద్వర్యంలో బొంరాస్‌పేట్ మండల టీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.మునుగోడు టీఆర్ఎస్ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తరపున గురువారం ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.తెలంగాణా ప్రభుత్వం సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కోట్ల యాదగిరి,మండల నాయకులు మహెందర్‌రెడ్డి,టీటీ.రామునాయక్,ఎంపీటీసీ శ్రావణ్‌గౌడ్,రవిగౌడ్,తిరుపతయ్య,మహేష్,ఖాజమైనోద్దిన్,శేఖర్‌గౌడ్,బండ శ్రీను,సలీం,హన్మంతు,నారాయణ,అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధికార దాహంతో, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బిజెపి

**మొయినాబాద్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** దేశంలో ఏ పార్టీకి లేని అధికార దాహం, బీజేపి పార్టీకి మాత్రమే ఉందని దేశంలో ఎన్నో రాష్ట్రాల్లో ఎన్నికల్లో గెలువకపోయినా ఎమ్మెల్యే, ఎంపీలను కోనుగోలు చేసి అధికారంలోకి బలవంతంగా, ప్రజా వ్యతిరేకంగా ప్రభుత్వాలను ఏర్పాటుచేసిందని, మిగితా రాష్ట్రాలో చేసినట్లు తెలంగాణలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కోనుగోలు చేయాలని చూస్తుందని, అన్నారు, ఇలాంటి ప్రజా వ్యతిరేక చర్యలు తెలంగాణలో ముఖ్యమంత్రి కేసిఆర్, బీజేపి ఆటలను కోనసాగనియవని, బుదవారం రాత్రి టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరుపించారన్నారు, అనంతరం బీజేపి పార్టీ దిష్టిబోమ్మను దగ్దం చేసి నినాదాలు చేశారు, ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కోంపల్లి అన్నంతరెడ్డి, మండల ఉపాద్యాక్షుడు గునుగుర్తి జేవంత్, నజీబ్ నగర్ గ్రామ అద్యక్షుడు సోమ మహేష్ యాదవ్, కమ్మరి యాదగిరి చారి, మోత్కూపల్లి సునిల్, వార్డుమెంబరు కిరణ్‌కుమార్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, టీఆర్ఎస్ కార్యాకర్తలు తధితరులు పాల్గోన్నారు.

## మంత్రి నిరంజన్‌రెడ్డిని కలిసిన ఖయ్యూమ్



రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న అబ్దుల్‌ఖయ్యూమ్ తదితరులు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖల మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని ఘట్‌కేసర్ ఎపిఎంఐ సభ్యులు కలిశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ టిఆర్ఎస్‌పార్టీ మైనారిటీ నాయకులు ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మంత్రి నిరంజన్‌రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్చం అందజేసి మంత్రితో వారు కొద్దిసేపు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలతో లబ్దిదారులకు ప్రయోజనం కల్గుతుందని సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని మంత్రి సూచించారు. ఎపిఎంఐ సభ్యులు మహమ్మద్ రఫీయుద్దిన్, మాసూమ్ తదితరులు మంత్రిని కలిసి వచ్చారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలపై విద్యార్థులకు అవగాహన

**శామీర్‌పేట, అక్టోబరు 27, ప్రభాతవార్త** తూంకుంటలోని విజ్ఞాన్‌భారతి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీసు అమరవీరుల త్యాగాలు,పోలీసుల విధి విధానాలపై విద్యార్థులకు శామీర్‌పేట పోలీసులు అవగాహన కల్పించారు. ఆ తరువాత సైకిల్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో అడ్మిన్ ఎస్ఐ వీరశేఖర్.ఎస్ఐ మునీందర్, ఎస్ఐ అనిత, పాఠశాల కరస్పాండెంట్ గోనె హనుమంతరెడ్డి, ప్రిన్సిపల్ జంగారెడ్డిలతో కలిసి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని విజ్ఞాన్‌భారతి ఉన్నత పాఠశాల వారి ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.పోలీసు అమరవీరుల త్యాగాలపై విద్యార్థులకు ఎస్ఐలు వివరించారు. అదే విధంగ ఈ నెల 22వ తేదీన విజ్ఞాన్‌భారతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలపై వ్యాసరచన పోటీలను పోలీసులు నిర్వహించినట్లు కరస్పాండెంట్ హనుమంతరెడ్డి తెలిపారు. విద్యార్థులకు అవగాహన, సైకిల్ ర్యాలీ కార్యక్రమంలో వారితో పాటు శామీర్‌పేట పిఎస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



తూంకుంట విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాల వారి ఆధ్వర్యంలో జరిగిన సైకిల్ ర్యాలీ,పాల్గొన్న ఎస్ఐ, సిబ్బంది,పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్, విద్యార్థులు